కానిస్టేబుళ్ల ఎంపికకు పరీక్షలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: కానిస్టేబుల్ ఎంపిక ప్రక్రియలో శుక్రవారం నాలుగవ రోజు 495 మంది అభ్యర్థులకు 283 మంది హాజరయ్యారు. వీరిలో 81 మంది అర్హత సాధించారు. స్టైఫండరీ కేడెట్ ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్ల దేహ దారుఢ్య , సామర్థ్య పరీక్షలు చిత్తూరు జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ మైదానంలో నాలుగవ రోజు కూడా పకడ్బందీగా కొనసాగాయి. నాలుగవ రోజు 495 మంది అభ్యర్థులకు 283 మంది హాజరు కాగా వీరిలో 81 మంది తదుపరి రాత పరీక్షకు అర్హత సాధించారు. కానిస్టేబుల్ ల ఎంపిక ప్రక్రియలో నాలుగవ రోజు మహిళా అభ్యర్థులకు పరీక్షల నిర్వహణకు ఎస్పీ మణికంఠ చందోలు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

మహిళా చైతన్య దీప్తి సావిత్రిబాయి పూలే

చిత్తూరులో నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

చిత్తూరు అర్బన్ : చిత్తూరు జిల్లా యుటిఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మహిళా టీచర్లు స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో నివాళులు అర్పించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి , ఆమె మహిళాభివృద్ధి కోసం చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి రమణ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం సోమశేఖర్ నాయుడు,జిల్లా సహాధ్యక్షురాలు రెహనా బేగం, సహాధ్యక్షులు కె.రెడ్డప్ప నాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ పి బాష, జిల్లా కార్యదర్శులు ఎం.పార్థసారథి, కె.సరిత, ఎం వి రమణ, పి సి బాబు , మండలం నాయకులు మునికృష్ణయ్య, రమేషు ,నాగరాజు ,గిరి, చంద్ర, దామోదరం,కవిత శ్వేత, దామోదర్ శెట్టి, జై శంకరు, వడివేలు యోగేశ్వర నాయుడు, రమేషు, గోపి, పట్టాభి నాయుడు, రోజా హేమలత, రవి, రాజశేఖర్ నాయుడు, భాను ప్రకాష్, ప్రేమలత, సురేంద్ర, రాజేంద్ర పాల్గొన్నారు.
మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శకురాలు, కుల వివక్ష, పితృ స్వామిక పీడనలపై పోరాడిన వీరనారి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు. సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా చిత్తూరు ఎంపీ ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు.

చిత్తూరు అర్బన్: పివికెయన్ డిగ్రీ కళాశాల్లో ఘనంగా సావిత్రి బాయి పూలేకు ప్రిన్సిపాల్ డాక్టర్ పి జీవనజ్యోతి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వరలక్ష్మి, రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి మీరా సాహెబ్ పాల్గొన్నారు.

చిత్తూరుఅర్బన్: ఏ ఎస్ ఎం మున్సిపల్ కాంప్లెక్స్ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో దక్షిణాది రాష్ట్రాల బీసీ సంక్షేమ సంఘం ఇన్‌ఛార్జి షణ్ముగం ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పలమనేరులో

గంగవరం: మండలంలోని సాయి గార్డెన్ సిటీ లో ఉన్న కళా మందిరం నిర్వాహకులు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసినాధం నాయుడు శుక్రవారం కళా మందిరంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నరేంద్రబాబు చంద్రశేఖర్, రామచంద్రమూర్తి, కార్యదర్శి పుష్ప పాల్గొన్నారు.

పలమనేరు: మహాత్మా సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి స్థానిక టవర్ క్లాక్ వద్ద బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మీపతి యాదవ్ ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. అనంతరం ఉపాధ్యాయు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అతిథులు పట్టణ సీఐ నరసింహ రాజు, మండల విద్యాశాఖ అధికారిణి లీలా రాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ పలమనేరు నియోజకవర్గ అధ్యక్షులు ఆనంద్ బాబు, నియోజకవర్గ బీసీ నాయకులు ఆర్‌బిసి కుట్టి, బీసీఎఫ్ జిల్లా ప్రచార కార్యదర్శి డి త్యాగరాజులు పూసల రవి, పురుషోత్తం, ప్రదీప్ బాలసుబ్రహ్మణ్యం స్వతంత్ర బాబు, లోకేష్ ఆచారి, ఈశ్వర్,ప్రకాష్ కృష్ణప్ప, తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరు పట్టణ సిఐటియు కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి ఆ సంఘం నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక జిల్లా కార్యదర్శి అన్నూర్ ఈశ్వర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఓబుల్ రాజు, గిరిధర్ గుప్తా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సాంఘిక సంస్కరణోద్యమానికి కృషి చేసిన ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు పాదం సుబ్రహ్మణ్యం, పాకాల సుబ్రహ్మణ్యం, ఎల్లప్ప, రాజా, జయంతి, ధనమ్మ నందిని, లక్ష్మయ్య, సరోజమ్మ హాజరయ్యారు.

సోమల: మండల కేంద్రమైన సోమల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ జి.గంగాధర నాయుడు నివాళు లర్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గౌతమ్, అందరి సహకారంతో స్త్రీల చదువుల కోసం 52 కళాశాలలు స్థాపించి విద్యను అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం వెంకటసుబ్బయ్య, శివయ్య, రవీంద్ర, చింతమాను రామకృష్ణ, వెంకటరమణ నాయక్ , సుధ, నాగరత్నమ్మ, లక్ష్మి, గీతాంజలి, శ్రీకాంత్ ,పుష్ప కుమార్ , విద్యార్థినివిద్యార్థులు, పాల్గొన్నారు.

సోమల: సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ జి.గంగాధర నాయుడు సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటసుబ్బయ్య, శివయ్య, రవీంద్ర, చింతమాను రామకృష్ణ, వెంకటరమణ నాయక్ , సుధ, నాగరత్నమ్మ, లక్ష్మి, గీతాంజలి, శ్రీకాంత్ ,పుష్ప కుమార్, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి అన్నపూర్ణ శారద ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్వేటినగరం ఉపాధ్యాయురాలు గీతను సన్మానిస్తున్న ఎస్వియు విసి అప్పారావు

వి కోట : మండల పరిధిలోని గోవిందాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కార్వేటినగరం: మండల పరిధిలోని డీఎం పురం ఉన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం హరిత, మాలతి,సుమతీలను పాఠశాల కమిటీ ఛైర్మన్ త్యాగరాజు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కేశవులు పాల్గొన్నారు. కత్తెరపలి, పాదిరికుప్పం, ఆర్కేఎస్పార్, కార్వేటినగరం బాలికల ఉన్నత పాఠశాల, టీకేఎం పేట ఉన్నత పాఠశాలల్లో, కొల్లాగుంట పాఠశాలలో కూడా సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు. కొల్లాగుంటలో పనిచేస్తున్న సొరకాయ పేట గీత ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎస్వి యూనివర్సిటీ విసి సిహెచ్ అప్పారావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారని హెచ్‌ఎం శ్రీనివాసులు తెలిపారు.

సదుం: సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు వై జయ కుమార్ రెడ్డి సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయినులకు శాలువాలు కప్పి, బహుమతులు అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాటశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రొంపిచర్ల: రొంపిచర్ల మండల కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సావిత్రిబాయి చిత్రపటానికి బీసీ సంఘాల నాయకులు బంగారు నారాయణస్వామి, డాక్టర్ రఘునాథ్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రొంపిచర్ల మండలం లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయుల సమావేశాన్ని ఎంఈఓ లు ఇందిర, శ్రీనివాసులు నిర్వహించారు. ఈ సమాజం మార్పు మహిళలతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల

బైరెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయురాలు గౌహర్‌ను సన్మానిస్తున్న ఎస్వియు విసి

బైరెడ్డిపల్లి లో ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న గౌహర్ సుల్తానా ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయ అవార్డును ఎస్వీ యూనివర్సిటీ, తిరుపతి లో శుక్రవారం ఆమెకు ఎస్వీయూ వైస్ ఛాన్సలర్ సిహెచ్ అప్పారావు చేతుల మీదగా ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయులు అవార్డు అందుకున్నారు. ఈమెకు మండల ఎంఈఓ, స్థానిక పాఠశాల ఉపాధ్యాయినిఉపాధ్యాయులు చరవాణి ద్వారా అభినందనలు తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:, కుప్పం టౌన్: ఈ నెల 5వ తేదీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం చేరుకుని 6,7వ తేదీల్లో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి మనికంఠ చందోలు, ప్రభుత్వ చీఫ్‌విప్ కలిచర్ల శ్రీకాంత్‌లు శుక్రవారం పరిశీలించారు. సిఎం పర్యటనలో ఆర్అండ్‌బి అతిథి గృహం, గుడిపల్లి మండలం ద్రావిడ విశ్వ విద్యా లయం కందుకూరి వీరేశలింగం సమా వేశపు మందిరంలో సమావేశ నిర్వహణ, ఇందిరా గాంధీ స్పోర్ట్స్ స్టేడియంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు స్థల పరిశీలన, నూతన క్లాస్ రూమ్ కాంప్లెక్స్ ప్రారంభో త్సవం, ద్రావిడ యూనివర్సిటీ అతిథి గృహంలో సెమినార్ హాల్ ప్రాంతాలలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నా రు. అగరం కొత్తపల్లి ప్రజలతో ముఖాముఖి నిమిత్తం ఏర్పాట్లను, భద్రతా అంశాలపై స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ అధికారులతో కలిసి కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, కడ పీడీ వికాస్ మర్మత్, వీరితో పాటు ద్రావిడ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ దొరస్వామి, రిజిస్ట్రార్ కిరణ్ కుమార్, స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ అడిషనల్ ఎస్పీ ఎస్.వి రమణ, జిల్లా అడిషనల్ ఎస్ పి రాజ శేఖర్ బాబు,కుప్పం ఆర్డీఓ శ్రీనివాసరాజు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

దేవాలయాలను రాజకీయ కేంద్రాలుగా మార్చొద్దు

సిపిఎం చిత్తూరు జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు

కరపత్రాలు విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్రంలో దేవాలయాలను రాజకీయ కేంద్రాలుగా మార్చేందుకు సంఘ్ పరివార్ ప్రయత్నిస్తోం దని, వాటిపై ఆధిపత్యం కోసం చేస్తున్న ఇలాంటి ప్రయత్నాలు ప్రజల మధ్య ఐక్యతను దెబ్బ తీస్తాయని, సమాజంలో చీలికలు తెస్తాయని సిపిఎం చిత్తూరు జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు పేర్కొన్నారు. చిత్తూరు సిపిఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ దేవాలయాలను రాజకీయ కేంద్రాలు గా, పండుగలను రాజకీయ ప్రచార కార్యక్రమాలుగా మారుస్తూ ప్రజల మధ్య చీలికలు తెచ్చేలా వ్యవహ రిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయాలపై ప్రభుత్వం నియంత్రణ వద్దనే పేరుతో చేపట్టిన చలో విజయవాడ పూర్తిగా ప్రజావ్యతిరేకమన్నారు. బిజెపి ప్రభుత్వ పాలిత ఉత్తరప్రదేశ్‌లో దేవాలయాలన్నీ ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారని, దీనికి చట్టం కూడా చేశారని గుర్తు చేశారు. 'ఇక్కడ మాత్రం ప్రభుత్వ ఆధీనంలో ఉండకూదంటే ఎలా?' ప్రశ్నిం చారు. అయోధ్య రామమందిరం ట్రస్టు కూడా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే వుందని, ఆ ట్రస్టులో ప్రభుత్వ ప్రతినిధులున్నారని, కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రస్టుతోనే నడుస్తోందన్నారు. దేవాలయాలు సజావుగాసాగేం దుకు ప్రభుత్వ నియంత్రణ అవసరమని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వమే దేవాలయాలను ప్రభుత్వం ఆధ్వర్యంలోకి తీసు కుంటూ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. రాష్ట్రాల్లో ఇలాంటి పద్ధతి మంచిది కాదని హితవు పలికారు. మతోన్మా దాన్ని పెంచే ఇలాంటి చర్యలను పూర్తిగా వ్యతిరేకించా లని ఆయన డిమాండు చేశారు. రాబోయే రోజుల్లో ఏపీలో అధికారంలోకి వచ్చేందుకు సంఘ్ పరివార్ బృందం ఇలాంటి చేష్టలకు యత్నిస్తోందని పేర్కొన్నా రు. 2000 సంవత్సరంలో శ్వేత కార్యక్రమం పేరుతో దళితులకు శిక్షణ ఇచ్చి దేవాలయాల్లో పూజారులుగా పెట్టారని, అనంతరం ఎత్తేశారన్నారు. దేవాలయాలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోతే 12 వేల మంది పురోహితులకు అన్యాయం ఏర్పడుతుందని, వారంతా జీతాల్లేక వీధినపడాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రస్తుతం దూపదీప నైవేద్యాలు, గౌరవ భృతి పేరుతో ఒక్కొక్కరికి ప్రభుత్వం రూ.15 వేలు ఇస్తోందని, రేపు వీరందరికీ నిలిపేస్తే పురోహితుల కుటుంబాలు ఎలా నడవాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు సురేంద్రన్, బాలసుబ్రహ్మణ్యం, జ్యోతి , దాసు పాల్గొన్నారు.

పది శాతం ఓపీలకు టీబీ పరీక్షలు చేయాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుధారాణి

మాట్లాడుతున్న డిఎంఅండ్‌హెచ్‌వో సుధారాణి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రెండు వారాలు నుంచి దగ్గు ఉన్న ప్రతి కేసును, పీహెచ్‌సికి వచ్చే ఓపీలో పది శాతం ఓపీని తప్పని సరిగా టీబీ పరీక్షలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుధారా ణి పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుధారాణి ఆధ్వర్యంలో ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అనిల్ కుమార్ సంయుక్త నిర్వహణలో శుక్రవారం ల్యాబ్ టెక్నీషియన్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ రెండు వారాలు నుంచి దగ్గు ఉన్న ప్రతి కేసును, పీహెచ్‌సీకి వచ్చే ఓపీలో పది శాతం ఓపీని తప్పని సరిగా టీబీ పరీక్షలు చేయాలన్నారు. పిహెచ్‌సిలో ప్రతి ఆశ కార్యకర్త ప్రతివారం గల్ల పరీక్ష కిట్ల ద్వారా అనుమానిత కేసుల నుంచి గల్ల సేకరించి పిహెచ్‌సిలో పరీక్షిం చాలని, డాక్టర్లు సూపరువైజర్లు వీటన్నింటినీ మానిటర్ చేస్తూ పాజిటివ్ వచ్చిన పేషెంట్స్‌కి చికిత్స ప్రారంభించి పూర్తి అయ్యేలా చూడాలన్నారు. 2025 కు టీబీ లేని సమాజ స్థాపనే అందరి ధ్యేయం అని తెలిపారు. అక్కడక్కడ మలేరియా, డెంగీ కనిపిస్తున్నందున రక్త పరీక్షలు విరివిగా చేపట్టాలని ఆదేశించారు. ఫీల్డ్‌లో ఆర్డిటి కిట్లు ద్వారా రక్త పరీక్షలు పరీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ రామచంద్రారెడ్డి, సబ్ యూనిట్ అధికారులు రామకృష్ణ, శివకుమార్ జిల్లాలోని పిహెచ్‌సి ల నుంచి ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

విద్యార్థి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - కార్వేటినగరం: అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఓ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు..మండల పరిధిలోని ఓ గ్రామంలో ఓ ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి మధ్యాహ్న భోజనం కోసం ఇంటికి వచ్చారు. అయితే ఆ విద్యార్థి తల్లి టైలరింగ్ పనిలో నిమగ్నమై 'భోజనం పెటుకుని తిను' అన్నట్లు సమాచారం. దీంతో ఇంటి లోపలకి వెళ్లిన విద్యార్థి పాఠశాల వెళ్లి ఎంతో సమయం గడుస్తున్నా ఎంతకీ బయటకు రాకపోవడంతో ఇంటిలోకి వెళ్లి చూసిన తల్లికి విద్యార్థి ఫ్యాన్‌కు ఉరివేసుకుని విగతజీవిగా కనిపించడంతో తల్లడిల్లిపోయిన తల్లి బోరున విలపించడంతో సమీపంలోని వారు సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థి మృత దేహాన్ని కిందకి దించినట్లు సమాచారం. విద్యార్థి ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి వుంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హైరోడ్డు విస్తరణ వేగవంతం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: హైరోడ్డు విస్తరణ పనులు వేగం పుంజు కున్నాయి. కట్టమంచి నుండీ రెడ్డిగుంట, ఎస్టేట్ నుండీ ఇరువారం వరకు హైరోడ్డును విస్తరించేందుకు అసిస్టెంట్ టౌన్ ప్లానింగ్ అధికారి నాగేంద్ర నేతృత్వంలో రోడ్డ విస్తరణకు అడ్డుగా ఉన్న కట్టడాలను తొలగిస్తున్నారు. శుక్రవారం గంగినేని చెరువు వద్ద రోడ్డు విస్తరణ మార్కింగ్ చేశారు.

కేన్సర్ లేని సమాజమే లక్ష్యం

జూమ్ కాన్ఫరెన్స్‌లో వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కరుణ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: కేన్సర్ లేని సమాజమే లక్ష్యమని రోజుకు ఐదు ఇళ్లను సర్వే చేయాలని వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కరుణ సూచించారు. శుక్రవారం నిర్వహించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారుల జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడుతూ ఎన్‌సిడిసిడి స్క్రీనింగ్ సర్వేపై ప్రతి ఇంటిని రోజులో కనీసం ఐదు ఇళ్లను 18 సంవత్సరాలు పైబడిన వారికి అందరినీ పరీక్షించి కేన్సర్‌పై అవగాహన కల్పించి, కేన్సర్ లేని సమాజ స్థాపనే ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యం అని తెలిపారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వేలో ఇంటింటి సస్పెక్ట్ కేసులను డాక్టర్ల ఆప్‌కు వెళతాయని వారు ఎఫ్‌డిపి, పిహెచ్‌సిలో కాని సస్పెక్ట్ అయిన కేసులను పరీక్షించి నిర్ధారించి అవసరమైతే పివోయు (ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్) సెంటర్లకు రెఫర్ చేయాన్నారు. అక్కడ పూర్తి పరీక్ష నిర్వహించి చికిత్స అందించాలని, కనీసం ఆరు నెలల నుంచి 9 నెలలలోపు ఈ కార్యక్రమాన్ని పూర్తిగా అన్ని గ్రామాలలో పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

దోమల నివారణకు జాగ్రత్తలు అవసరం

జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అనిల్ కుమార్

పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న జిల్లా మలేరియా అధికారి డాక్టరు అనిల్‌కుమార్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఫ్రైడేను డ్రై డేగా పాటించి దోమల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకుని జ్వరాల నిరోధానికి కృషి చేయాలని జిల్లా మలేరియా అధికారి డాక్టరు అనిల్‌కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురకంబట్టు అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని 47 వ వార్డు కట్టమంచి లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతో కలిసి ఇంటింటి ఫీవర్ సర్వే, దోమల లార్వా సర్వే నిర్వహించి లార్వాలను గుర్తించి వాటిని తొలగించి దోమల నివారణ మందును పిచికారీ చేయించి ప్రజలకు డెంగీ, చికున్ గున్యా, మలేరియా, బోదకాలు తదితర జ్వరాలు రాకుండా ఫ్రైడే డ్రైడే పాటించాలని, దోమలు కుట్టకుండా దోమలు తెరలు వినియోగించాలని ఇంటి చుట్టూ మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, పనికిరాని వస్తువులైన పగిలిన కుండలు, పాత టైర్లు, టెంకాయ చిప్పలు, ప్లాస్టిక్ కప్పులు, తదితరాలు లేకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా ఆఫీస ర్ రామచంద్రారెడ్డి , సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, శివ సుబ్రహ్మణ్యం, సూపరు వైజరు నారాయణ, ఏఎన్ఎం సుజాత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఫార్మసిస్ట్ ఉద్యోగాలు 15 కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ సుధారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగాలకు సంబంధించిన దరఖాస్తు నమూనా ఇతర వివరాలు వైద్య ఆరోగ్యశాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని భర్తీ చేసిన దరఖాస్తులతో పాటు నిర్దేశించిన దరఖాస్తు రుసుం, సర్టిఫికెట్లను ఈనెల 4 నుంచి 17వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపల దరఖాస్తులను కడప ప్రాంతీయ సంచాలకులు వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయానికి చేర్చాలని కోరారు. నిర్దేశించిన గడువు తర్వాత వచ్చే దరఖాస్తులను పరిగణలోకి తీసుకోబోమని తెలిపారు.

చిరుత దాడిలో మేక మృతి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: చిరుత దాడులో మేక మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని మొగిలి గ్రామం సమీపంలోని గౌన్ చెరువు వద్ద చోటు చేసుకుంది. యానాద కాలనీకి చెందిన యానాది చిన్నప్ప సంబంధించిన మేకలు శుక్రవారం సాయంత్రం మేతకు తోలగా సమీపంలోని చిరుత మేకలపై దాడి చేసిందని ఒక మేక మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు.

కల్లూరు రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - సదుం : సదుం - కల్లూరు రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. వర్షం పడితే సదుం - కల్లూరు రోడ్ బట్టు వారి పల్లి వద్ద, ఎరుకుల కాలనీ దిగువ ప్రాంతంలో రోడ్డుపై నీటి గుంతలు ఏర్పడి ఇబ్బందికరంగా మారింది. కల్లూరు రోడ్డు, నడిగడ్డ రోడ్డుపై ఏర్పడిన గుంతలపై 'గుంతల రోడ్డు..తప్పని పాట్లు' అనే శీర్షికన గత ఏడాది నవంబరు 22వ తేదీ ప్రజాశక్తి వార్తా కథనం ప్రచురించింది. ఈ మేరకు ఆర్అండ్‌బి అధికారులు స్పందించారు. శుక్రవారం కల్లూరు రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. గుంతల రోడ్డును శాశ్వత ప్రాతి పదికన పూడ్చారు. దీంతో గుంతల రోడ్డుకు మహర్దశ పట్టిందని గ్రామస్తు లు, వాహన చోదకులు ఆనందం వ్యక్తం చేశారు.

కీలపల్లి రహదారికి మోక్షం ఎప్పుడో?

- కంకర తోలి వదిలేసిన వైనం
- పాదచారులు, వాహన చోదకులకు తప్పని కష్టాలు

కంకర వేసి వదిలివేసిన రోడ్డు

ప్రజాశక్తి -గంగవరం: మండలంలోని చెన్నై -బెంగళూరు జాతీయ రహదారి నుండి కీలపల్లి మీదుగా బాలేపల్లి నుండి బైరెడ్డిపల్లి, పుంగనూరు రహదారికి మూడు కిలోమీటర్ల దూరం వుంది. ఈ దారికి గత ప్రభుత్వ హయాంలో నాలుగేళ్ల క్రితం మరమ్మతుల కోసం కంకర తోలి వది లేయడంతో అర్ధాంతరంగానే పనులు ఆగిపోయాయి. అప్పటి నుండి ఈ రెండు గ్రామాల వారు అటు పలమనేరు కాని, పుంగనూరుకి కాని వెళ్లాలంటే నరకప్రాయంగా ఏర్పడింది. ఈ రహదారిలో ద్విచక్ర వాహనాలు వెళ్లేం దుకు సైతం వీలు లేకపోవడంతో అనేకసార్లు అధికారుల దృష్టికి అర్జీల రూపంలో తెలిపినా ప్రయో జనం లేకపోయిందని విచారం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో అన్ని గ్రామాలకు సిమెంట్ రోడ్లు మంజూరయ్యాయని జాతీయ రహదారుల నుండి గ్రామాలకు వెళ్లే దారుల పనులు పూర్తయ్యాయని, కానీ ఈ గ్రామాలకు మాత్రం ఎందుకు రోడ్డు వేయలేకపోతున్నారో అర్థం కావడంలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రైతులు పండించిన కూరగాయల పంటలు మార్కెట్‌కి తరలించాలంటే ఈ గ్రామాలకు వాహనాలు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఎక్కువ మంది రైతులు పశువులను మేపి డెయిరీలకు పాలు సరఫరా చేస్తున్న నేపథ్యంలో పాల బండ్లు గ్రామాల్లోకి వచ్చేందుకు వీలు లేక ద్విచక్ర వాహనాలపై పాల క్యాన్లు తరలించి రహదారి వద్దకు చేర్చాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఈ రహదారి పనులు పూర్తి చేసి ఈ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కలిగించాలని స్థానికులు కోరుతున్నారు.

కుక్క కాట్లు..వాహన చోదకుల పాట్లు

- వెంటపడి తరుముతున్న శునకాలు
- వాహన చోదకులు, పాదచారుల భయాందోళన

రోడ్లపై భయాందోళన కలిగిస్తున్న శునకాలు

ప్రజాశక్తి- చిత్తూరు టౌన్: చిత్తూరు నగరంలో ప్రధాన రహదారితో సహా అన్ని ప్రాంతాలలో శునకాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. కుక్కలు గుంపులు, గుంపులుగా చేరి పాదచారులు, ద్విచక్ర వాహనదారుల పై దాడికి దిగుతున్నాయి. ఉదయం స్కూలుకు వెళ్లే పిల్లల పై, ద్విచక్ర వాహనదారుల వెనుక పరిగెత్తుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కుక్కలు పరిగెత్తడంతో వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురి అవుతున్నారు. వాహనదారులు అదుపుతప్పి మరో వాహనాలు ఢీకొనడంతో తరచుగా యాక్సిడెంట్లు సంభవిస్తున్నాయి. రాత్రి వేళల్లో కుక్కలు గుమిగుడి విపరీతంగా అరవడంతో నగరవాసులు రాత్రి వేళల్లో జాగారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రాత్రి 10 దాటిన తర్వాత వీధులలోకి వెళ్లాలన్నా, వాహనాల్లో తిరగాలన్నా స్థానికులు, ఇతర ప్రాంత వాసులు హడలిపోతున్నారు. కుక్కల విపరీతంగా అరుస్తూ వాహనదారులు, పాదచారులను వెంటబడి కరుస్తుండడంతో ఆసుపత్రి పాలవుతున్నారు. కుక్కలు వల్ల ప్రధాన దారుల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పాటు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కుక్కలతో పాటు ఆవులు, గేదలు, కూడా ప్రధానదారుల్లో వీధుల్లో రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ నగర వాసులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు డ్వాక్రా సంఘాల సభ్యుల సమావేశం

ప్రజాశక్తి-పూతలపట్టు: పూతలపట్టు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు డ్వాక్రా సంఘాల మహిళలతో నిర్వహించనున్న సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మురళీమోహన్ హాజరు కానున్నారు. ఈ పర్యటన విజయవంతానికి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఏపీఎం సింగన్న శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మాజీ ఉప సర్పంచ్ తల్లికి నివాళి

రంగమ్మకు నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి - వెదురుకుప్పం : మండలానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు, డిఎన్ఆర్ కండ్రిగ మాజీ ఉప సర్పంచ్ సుబ్రహ్మణ్యం తల్లి రంగమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గంగాధర నెల్లూరు నియోజక వర్గ వైసిపి నియోజవర్గ సీనియర్ నాయకులు హరికృష్ణ, వైసిపి రాష్ట్ర కార్యదర్శి పేట ధనంజయ రెడ్డి శుక్రవారం ఆ గ్రామానికి చేరుకుని రంగమ్మ భౌతిక దేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి పేట ధనంజయ రెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, సుబ్రహ్మణ్యం, గురుస్వామి, వడివేలు, పరమేశ్వరరెడ్డి, రామచంద్రయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ సమస్యలు లేని గ్రామాలు చేయాలి: తహాశీల్దారు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం : భూ సమస్యలు లేని గ్రామాలుగా చేయాలని తహాశీల్దారు బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని జంబు వారి పల్లి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారని ఈ సదస్సులో సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతి సమస్యను పరిష్కరిష్కరిస్తామని, నూతన పట్టా పాస్ పుస్తకాలు మార్చుకునేందుకు ఫిబ్రవరి నెల చివరలో ఉంటుందని సమస్యలు ఉన్నవారు పాస్ పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమర, ఉప సర్పంచ్ కమల్నాదిరెడ్డి, ఆర్ఐ మధుసూదన్, సర్వే లావణ్య, ఎండోమెంట్ సిబ్బంది, శరవణ కుమార్ పలువురు వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రామకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన రెవెన్యూ సదస్సులతో రైతుల భూముల సమస్యలు పరిష్కారం అవుతాయని టిడిపి మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మణింద్రం గ్రామపంచాయతీలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను రీ సర్వే చేసి హద్దులు చూపుతారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భూ సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు బాబు, డిప్యూటీ తహాశీల్దారు బాలాజీ, ఆర్ ఐ నారాయణ, శ్రీరాములు రెడ్డి, రామలింగారెడ్డి, వెంకటరమణ, మంజునాథ్ రెడ్డి ,బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

బైరెడ్డిపల్లి: మండలంలోని కైగల్ ప్రాంతం పలమనేరు నియోజకవర్గానికే తలమానికంగా నిలబడనుందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. కైగల్ పంచాయతీ కేంద్రంలో జరిగిన రెవెన్యూ సదస్సులో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రెవెన్యూ సమస్యలు అధికం కావడానికి వైసిపి ప్రభుత్వ నిర్ణయాలే కారణమన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటుతో పాటు టూరిజం హబ్ గా కైగల్ అభివృద్ధి చెందుతుందని ఇప్పటికే ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకుందన్నారు. వీలైనంత త్వరగా కైగల్ ప్రాజెక్టు పనులు పూర్తి చేయడమే గాక హంద్రీ-నీవాను అనుసందానంతో బైరెడ్డిపల్లి, వీ.కోట మండలాలకు తాగు తాగునీటికి ఇబ్బందులు ఉండబోవన్నారు. కాబట్టి ఇప్పుడు ప్రతి ఒక్కరు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు మండల తాసిల్దార్ మాధవ రాజు,శాఖల అధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కిశోర గౌడ, బైరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ జయకుమార్,ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, వీకోట మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, సీనియర్ నాయకులు రాంబాబు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించడం అభినందనీయం

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలోను రాణించడం ఆనందంగా ఉందని కళాశాల ఛైర్‌పర్సన్ శాంతా నాగరాజు తెలిపారు. తమ కళాశాలలో బీకాం తృతీయ సంవత్సర విద్యార్థి జగపతిని అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ఛైర్మన్ సాగర్ రాజు మాట్లాడుతూ గత కొద్ది రోజులకు ముందు తిరుపతి నగరంలో ఇంటర్ కాలేజ్ చెస్ టోర్నమెంట్ జరిగినట్టు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న తమ కళాశాల విద్యార్థి ఉత్తమ ప్రతిభను కనబరిచి ఎస్ వి విశ్వవిద్యాలయం తరుపున సౌత్ జోన్ యూనివర్సిటీ టోర్నమెంట్కు ఎన్నికైనట్టు తెలిపారు. జనవరి 8వ తేదీ నుండి తమిళనాడు రాష్ట్రంలోని వెల్ టెక్ విశ్వవిద్యాలయంలో సౌత్ జోన్ యూనివర్సిటీ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ పోటీలలో సైతం తమ కళాశాల విద్యార్థి ఉత్తమ ప్రతిభను కనబరిచి, రాణించాలని ఆశించారు. అలాగే తమ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్ ను ప్రిన్సిపాల్ సుధారాణి అభినందించారు.

వైసీపీ నుండి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కుప్పం రూరల్ : కుప్పం మండలం మల్లనూరు గ్రామానికి చెందిన వైసిపి అభిమానులు మండల టిడిపి అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. పట్టణ పరిధిలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపిలో చేరిన వైసిపి అభిమానులకు స్వయంగా ఎమ్మెల్సీ, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు టిడిపి కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో నూతనంగా చేరిన వారు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ అభివృది చంద్రబాబుతోనే సాధ్యమని నమ్మి, ఆయన నాయకత్వంలో పనిచేయాలన్న కుతూహలంతో వైసీపీని వీడి టిడిపిలో చేరినట్టు ప్రకటించారు. రెండు మూడు రోజులలో కుప్పంలో జరగనున్న బాబు పర్యటనను విజయవంతం చేయడానికి తమ వంతు బాధ్యత వహిస్తామని తెలిపారు.

నేడు మధ్యాహ్న భోజనం ప్రారంభం

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలోని చవటగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మధ్యాహ్నం భోజనాన్ని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వీఎం థామస్ ప్రారంభిస్తారు. మాజీ మండల పార్టీ అధ్యక్షులు , క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మోహన్ మురళి శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ థామస్ శనివారం ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యతోపాటు, మంచి భోజనం విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. దీంతో కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పిచ్చిగుండ్ల ప్రజలను ఆదుకుంటాం

ట్రైనీ కలెక్టర్ హిమవంశి

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: పిచ్చిగుండ్ల ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటాం. శుక్రవారం గంగాధర నెల్లూరు పంచాయతీ పరిధిలోని ఎంబీసీ కాలనీ పందులు వారి ఇండ్లను సందర్శించిన ట్రైన్ కలెక్టర్ డి. హిమవంశీ ఈ సందర్భంగా ఆయన పిచ్చి గుండ్ల నివాసీలకు కనీస సౌకర్యాలు లేకపోవడం వారి దయనీయ జీవనస్థితిని గమనించారు. వీరు తారుపాల పట్టతో జోబిడీ, పూరి గుడిసెలో నివసిస్తున్నారు. వీరికి కనీస కరెంటు సరైన తాగునీటి పరిస్థితి లేదు వీరికి వ్యవసాయం చేసుకునేందుకు భూమి లేక, పాఠశాల సౌకర్యం లేదనే విషయాన్ని గమనించి పిచ్చి గుండ్ల ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పిచ్చి గుండ్ల ప్రజలతో మాట్లాడుతూ మీకు సీడ్ సర్వే కార్యక్రమం కింద ల్యాండ్, కరెంటు, వాటర్ పక్కా ఇండ్లు పెన్షన్లు మంజూరుకు కృషి చేస్తానని అన్నారు మీ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరిగతిన తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు కిరణ్ కుమార్, చంద్రశేఖర్, అమల గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశాలకు ఇచ్చిన హామీ ఏమైంది?

ప్రజాశక్తి -విజయపురం, నగరి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశాలకు వేతనాలు పెంచుతామని ఉద్యోగానికి భద్రత కల్పిస్తామని ఆశాల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిందని ఆ హామీ ఏమైందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందామర్రై ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు విజయలక్ష్మి రూప అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. 18 సంవత్సరాలుగా గర్భవతులకు, బాలింతలకు, నవజాత శిశువులకు సేవలు అందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలను, ఆరోగ్య సూత్రాలను క్షేత్రస్థాయిలో సర్వేల రూపంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకెళ్లి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక భూమిక పోషిస్తున్న ఆశా కార్యకర్తల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ధరలు విపరీతంగా పెరిగాయని దానికి అనుగుణంగా వేతనాలు రూ.26 వేలకు పెంచాలన్నారు. అధికారులు ఆశాలచే కేటాయించిన పనులనే చేయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇచ్చి ప్రతి నెల పెన్షన్ రూ.10 వేలు ఇవ్వాలని, రూ. 10 లక్షల ఉచిత ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సాధారణ సెలవులు, వేతనంతో కూడిన మెటర్నిటీ సెలవులు ఇవ్వాలని, రికార్డులను ప్రభుత్వం సరఫరా చేయాలని కోరారు. ఆశాలకు సంబంధం లేని రక్త పరీక్ష, గల్ల పరీక్ష, గల్ల సేకరణ పనులు చేయించరాదన్నారు. ఈ సమావేశంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజేశ్వరి, ఇంద్ర, పుష్ప, రేణుక, సుబ్బలక్ష్మి, జయప్రద పాల్గొన్నారు.

ఎంపీడీవో తీరుపై స్థానికుల ధ్వజం

-డీఎల్‌డివో తనిఖీ

ప్రజాశక్తి -విజయపురం: విజయపురం ఎంపీడీవో తీరుపై మండలంలోని శ్రీహరిపురం వాసులు శుక్రవారం ధ్వజమెత్తారు. గురువారం ఎంపీడీవో రమణప్రకాష్ సాయంత్రం 4.30 గంటలకు సచివాలయానికి తాళం వేసి సిబ్బంది విధులకు డుమ్మా కొట్టారని పత్రికా ప్రకటన చేశారు. దీంతో డీఎల్‌డీవో శుక్రవారం తనిఖీ చేశారు. కానీ వాస్తవానికి పూర్తిగా విరుద్ధమని గ్రామస్తులు తెలిపారు. కోతుల బెడద వల్ల సచివాలయానికి తాళం పెట్టి పన్నులు వసూలు చేయడానికి గ్రామంలో వెళితే ఆయన తనిఖీ నిమిత్తం వచ్చారని, సిబ్బంది ద్విచక్ర వాహనాలు కూడా కార్యాలయ ఆవరణలోనే వున్నాయని ఎక్కడికి వెళ్లారంటూ మద్యం మత్తులో చిందులు తొక్కుతూ సచివాలయానికి తాళం ఆయనే స్వయంగా వేసి తాళాలు కూడా తన వెంట తీసుకెళ్లారని, సంఘటనా స్థలానికి చేరుకున్న సచివాలయ సిబ్బందిని పట్టించుకోకుండా నానా మాటలు మాట్లాడారని స్థానికులు తెలిపారు. గ్రామస్తులు అందరూ మూకుమ్మడిగా మాట్లాడడంతో వేరే వ్యక్తి ద్వారా తాళాలు పంపారని, అనంతరం సాయంత్రం 6.30 గంటలకు సిబ్బంది బ్యాగులు తీసుకొని ఇంటికి బయలు దేరారని, అన్ని ఆయన చేసి సిబ్బందిపై విరుచుకు పడ్డారని తెలిపారు. ఈ విషయమై స్థానికులు, టీడీపీ నాయకులు జడ్పీ సీఈవోకు ఫిర్యాదు చేస్తున్నట్టు తెలిపారు. ఆయన ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్న రెండు నెలల్లో పలు ఆరోపణలు ఎదుర్కొంటు న్నారని, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయంలో సిబ్బంది, సచివాలయ సిబ్బందిపై విరుచుకొని పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

అపోలో ఆధ్వర్యంలో మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: అపోలో విశ్వవిద్యాలయంలో బయోమెడికల్ సైన్సెస్, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ విభాగం సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ నేషనల్ కౌన్సిల్ సహకారంతో "జీన్ హెల్త్ కనెక్ట్ మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్' ను నిర్వహించింది. ప్రొఫెసర్ ఎ సేతురామన్, ఎగ్జామినేషన్స్ కంట్రోలర్, ఎం పోత రాజు, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ భాస్కర్ రెడ్డి, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్, ప్రొఫెసర్ ఆర్ సత్యనారాయణ, బయోమెడికల్ సైన్సెస్ విభాగాధిపతి సమక్షంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వినోద్ భట్ ఈ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. భారతీయ జనాభాలో పెరుగుతున్న జన్యుపరమైన రుగ్మతల భారాన్ని పరిష్కరించడానికి సకాలంలో జన్యు పరీక్షలు, విద్య అవసరాన్ని ఈ ఎగ్జిబిషన్ చెబుతోందన్నారు. జీన్ హెల్త్ కనెక్ట్ అనేది జన్యుపరమైన వ్యాధుల క్లిష్టమైన సమస్య గురించి ప్రజలకు, ప్రత్యేకించి యువకులకు అవగాహన కల్పించే ముఖ్యమైన ప్రయత్నం అన్నారు. భారతదేశం జన్యుపరమైన రుగ్మతల ప్రాబల్యాన్ని ఎదుర్కొంటోందని, ఈ ఎగ్జిబిషన్ ద్వారా సామాన్య ప్రజలలో ముఖ్యంగా యువకులలో జన్యు పరమైన వ్యాధులతో బాధపడేవారి రుగ్మతలు, అనుమానాలు, వారి స్థితి గతులను తెలుసుకొని, వారికి సన్మార్గాన్ని చూపి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపే ప్రయత్నం అపోలో యూనివర్సిటీ యాజమాన్యం చేశారు .మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రత్యేకంగా రూపొందించిన బస్సు 20 ఇంటరాక్టివ్ ఎగ్జిబిట్‌లను కలిగి ఉంటుందని, ఇది జన్యువుల పనితీరు, జన్యుపరమైన వ్యాధుల వ్యాప్తి , వాటిని సమర్థవంతంగా నిరోధించే, నిర్వహించే మార్గాలను వివరిస్తుందన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా, అపోలో యూనివర్సిటీ అధ్యాపకులు జన్యుపరమైన ఆరోగ్య సవాళ్లకు పరిష్కారాలను అందించడంలో సైన్స్, టెక్నాలజీ పాత్రను నొక్కి చెప్పారు.

ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న విద్యార్థులు

చిత్తూరు బార్ అసోసియేషన్ ఎన్నిక

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : చిత్తూరు బార్ అసోసియేషన్ (చిత్తూరు న్యాయవాదుల సంఘం) అధ్యక్షులుగా శంకరనాయుడు ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలను నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలను నిర్వహించారు. ఈ క్రమంలో 392 ఓట్లకు 373 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 19 మంది ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఈ క్రమంలో అధ్యక్ష స్థానానికి పోటీచేసిన న్యాయవాది శంకరనాయుడుకు 176 ఓట్లు, మద్దిపట్ల చంద్రశేఖర్ కు 102, మోహనరామిరెడ్డికి 48, హరికృష్ణకు 26, జానకిరామరెడ్డికి 22 ఓట్లు పోలయ్యాయి దీంతో అధ్యక్షులుగా శంకరనాయుడు 74 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అదేవిధంగా కార్యదర్శి స్థానానికి పోటీ చేసిన న్యాయవాది సురేష్ రెడ్డి తన సమీప ప్రత్యర్థి చక్రవర్తిరెడ్డిపై 103 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ క్రమంలో సురేష్ రెడ్డికి 204, చక్రవర్తిరెడ్డికి 101, విశ్వనాథ్ కు 65 ఓట్లు పోలయ్యాయి. కోశాధికారి స్థానానికి పోటీ చేసిన ఆనంద్ కు 147, దేవేంద్రనాథ్ కు 137 మహేశ్వర్ కు 91 ఓట్లు పోలియ్యాయి. దీంతో ఆనంద్ తన సమీప ప్రత్యర్థి దేవేంద్ర నాథ్ పై 10 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. పోటీ చేసిన జి భూప్రసన్నకు 243, లోకనాథంకు 129 ఓట్లు పోలయ్యాయి. దీంతో భూప్రసన్న నూట పద్నాలుగు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. లైబ్రరీ విభాగానికి పోటీ చేసిన రవిచంద్రన్ కు 257, వరదరాజులుకు 114 ఓట్లు పోలయ్యాయి. దీంతో రవిచంద్రన్ 143 ఓట్ల అత్యధిక మెజారిటీతో విజయ ఢంకా మోగించారు. దీంతో పాటు సాంస్కృతిక విభాగానికి పోటీ చేసిన రాజాచంద్రయాదవ్ కు 174, శాంతికి 97, వెంకటేష్ కు 90 ఓట్లు పోలయ్యాయి. ఈ నేపథ్యంలో రాజా చంద్రయాదవ్ తన సమీప ప్రత్యర్థి శాంతిపై 77 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ప్రధాన ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది జి వసంతకుమార్, సహాయ ఎన్నికల అధికారులుగా కేఎస్ రవీంద్రన్ ఎస్ విజయభాస్కర్ అధికారులుగా ఈ సందర్భంగా విజయం సాధించిన కార్యవర్గ ప్రతినిధులు విలేకరులతో మాట్లాడుతూ తమ రెండేళ్ల పదవీ కాలంలో న్యాయవాదుల అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాగా ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికైన చిత్తూరు బార్ అసోసియేషన్ కార్యవర్గం

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - వెదురుకుప్పం: మండల విద్యా వనరుల శాఖ కార్యాలయంలో యుటిఎఫ్ క్యాలెండర్లు, డైరీలను ఉపాధ్యాయులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం విద్యా శాఖాధికారులు మహేశ్వరరావు , దామోదరం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశయ్య, శ్రీనివాసులు, జయ చంద్రారెడ్డి, యుగంధర్ ,గురునాథం , రామచంద్రారెడ్డి, మురగయ్య బాలసుబ్రహ్మణ్యం, భారతి, అక్బర్ బాషా, ధనంజయ, రాజేశ్వరి , లోకనాథం, డానియల్ విజయ్ కుమార్, శ్రీనివాసరావు, రవికుమార్ , హరిబాబు, చిట్టిబాబు, సంషుద్దీన్ పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

తహాశీల్దారులపై చర్య తీసుకోవాలి

ఆర్‌డీవోకు బీసీ ఫ్రంట్ నాయకుల వినతి

ప్రజాశక్తి-పలమనేరు: రియల్ ఎస్టేట్ వ్యాపారి కృష్ణకుమార్‌పై దౌర్జన్యానికి పాల్పడిన పలమనేరు నియోజకవర్గ పరిధిలోని గంగవరం, పెద్దపంజాణి మండలాల తహాశీల్దారులపై చర్యలు తీసుకోవాలని బీసీ ఫ్రంట్ నాయకులు పలమనేరు ఆర్‌డీవోకు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బిసి ఫ్రంట్ నాయకులు మాట్లాడుతూ మద్యం మత్తులో రియల్ ఎస్టేట్ వ్యాపారి కృష్ణకుమార్ పై దౌర్జన్యంగా రౌడీ మూకల్లా వ్యవహరిస్తూ చేయి చేసుకొని గాయాలపాలు చేసిన తహాశీల్దారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని బిసి ఫ్రంట్ నాయకులు పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రక్షాళన చేపట్టాలని కోరారు. ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి వారిపై తగు చర్యలు తీసుకోవాలని చిత్తూరు జిల్లా బిసి ఫ్రంట్ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కలెక్టరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పూలే గోవిందస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేరంగుల సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి వెంకట్రమణ, పలమనేరు పట్టణ అధ్యక్షులు జి లక్ష్మీపతి యాదవ్, గౌరవ అధ్యక్షులు వి. నంజాండప్ప, నియోజకవర్గ మండల బిసిఫ్రంట్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌డీవోకు వినతిపత్రం అందిస్తున్న బీసీ ఫ్రంట్ నాయకులు

ఎరువుల వాడకంపై అవగాహన

ప్రజాశక్తి -విజయపురం, నగరి : ఎరువుల వాడకంపై రైతులకు ఇఫ్‌కో జిల్లా మేనేజరు మని చంద్రకుమార్ అవగాహన ఏర్పరిచారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక సహకార కేంద్రంలో ఇఫ్‌కో ఎరువుల విక్రయదారుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇఫ్‌కో జీవ ఎరువులు, రైజోబియం, బ్యాక్టీరియా, పోటాషియం మెబిలైజింగ్, జింక్ సాల్యుబులైజింగ్, ఎన్‌పికే లిక్విడ్ కన్సార్టియా ఎరువులు ఏ విధంగా వాడలో రైతులకు అవగాహన ఏర్పారిచారు. అధిక దిగుబడులకు వరప్రదాయని అయినటువంటి సాగరిక గోల్డ్ గుళికలు, ద్రవము ఎకరాకు పది కేజీల చొప్పున వాడాలని తెలిపారు. ఎరువులు కొనుగోలు చేసే సమయంలో సొసైటీలందుగానీ, డీలర్ల వద్ద గానీ రశీదులు పొందాలన్నారు. ఇఫ్‌కో టోకియా గ్రామీణ వ్యక్తిగత ప్రమాద బీమా 'సంకటహరణ బీమా పథకం' ద్వారా ప్రమాదంలో మరణించిన వారికి రూ.2 లక్షల భీమా సౌకర్యం కల్పిస్తారన్నారు. ఈ సమావేశంలో సంఘ సీఈవో తులసి పిళ్లె, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

LOSS OF DOCUMENTS

I AJJAMAREDDYPALLI VENKATRAMANA, S/o A.MUNUSWAMY Residing at D.NO: 1-45, Raganipalle, Chedalla Village, Punganur Mandal, Chittoor district. AP-517247, Here with declare that I have lost original sale deed documents bearing no's 521/2000, at my house shifting,If any one found please contact above address.today onwards I used to certificates copies sale deed documents for my property transaction.If any one found and used that above original documents become illegal and void transaction and my self taking loan from "VERITAS FINANCE" Madanapalle Branch by pledging my Citified copy of **sale deed Doc. No: 521/2000.**

గౌరవ చిత్తూరు ప్రధాన జిల్లా జడ్జి వారి కోర్టులో
ప్రొబేటు O.P.No. 410 of 2024

జి.త్యాగరాజు, ...పిటిషనరు
S/o జి.నారాయణ స్వామి,
రామక్రిష్ణాపురం గ్రామం,
పెనుమూరు పోస్టు & మండలం,
చిత్తూరు జిల్లా

-VS-

నిల్ ....రెస్పాండెంట్స్

జనరల్ నోటీసు

పిటిషనర్ యొక్క బంధువు జి.యువకుమార్ తన పేరున వ్రాసి ఉంచి ఉన్న 20-03-2024వ తేదీ నాటి వీలునామాకు చట్టబద్ద దృవీకరణ(ప్రొబేట్) కొరకు పై ప్రొబేటు O.P.ని దాఖలు చేసి ఉన్నారు. అందుకు ఆక్షేపణలు ఉన్నవారు **24-01-2025 ఉదయం 10-30** గంటలకు పై కోర్టు నందు హాజరై తమ ఆక్షేపణలు స్వయముగా గాని, అడ్వకేటు ద్వారా గాని తెలుపు కోవచ్చును.

షెడ్యూలు

చిత్తూరు డిస్ట్రిక్ట్ - చిత్తూరు సబ్ డిస్ట్రిక్ట్ - పెనుమూరు మండలం - పెనుమూరు రెవెన్యూ గ్రామ లెక్క దాఖల - పట్టా నెం.118 క్రింద గల వ్యవసాయ భూములు.
1.సర్వే నెం.47/బి - డ్రై - ఎ.0.09 సెంట్లు
2.సర్వే నెం.52/బి - డ్రై - ఎ.1.99 సెంట్లు
3.సర్వే నెం.53/సి - డ్రై - ఎ.0.05 సెంట్లు
ఐటెమ్స్ 1 నుండి 3 క్రింది హద్దులలో
తూర్పు : శ్రీధర్ భూమి, పడమర : కుంట కట్ట(ట్యాంక్ బండ), ఉత్తరం : కన్నయ్య & దీపు భూములు, దక్షిణం : కన్నయ్య భూమి

చిత్తూరు,
03-01-2025

డి.రాజేంద్ర రెడ్డి
అడ్వకేటు

క్రైం న్యూస్

కారు, ద్విచక్ర వాహనం ఢీ

ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - రామకుప్పం: మండల సరిహద్దు లోని కర్ణాటక రాష్ట్రం రాజుపేట రోడ్డులో కారు, ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు రామకుప్పం మండలంలోని కృష్ణమనాయలపల్లి గ్రామానికి చెందిన వెంకటరెడ్డి(46) గెర్నేపల్లి కు చెందిన రమేష్ రెడ్డి (45) సొంత పనుల నిమిత్తం రాజుపేట రోడ్డులో బైక్ పై వెళ్తుండగా కుప్పం- పలమనేరు జాతీయ రహదారిలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో వారిద్దరికి తీవ్ర గాయాలు కావడంతో కుప్పం పి ఈ ఎస్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం వెంకటరెడ్డిని బెంగళూరు ఆసుపత్రికి తరలించారు. దీంతో కర్ణాటక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహన దొంగలు అరెస్ట్

పది ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి -వి కోట : మండల పరిధిలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్టు చేసి సుమారు 5 లక్షల రూపాయలు విలువైన 10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పలమనేర్ డి.ఎస్.పి ప్రభాకర్ తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు మండలమైన వి కోట పరిధిలో ఇటీవల ద్విచక్ర వాహనాలు చోరీలు అధికం కావదాంతో పోలీసులు వాటిపై దృష్టి సారించారు. పల్లె డిఎస్పి హరీష్ అన్నకు వీకోట సోమశేఖర్ రెడ్డి, ఎస్ఐ బాబు లు పట్టణంలో తనిఖీలను ముమ్మరం చేశారు. శుక్రవారం దుర్గమ్మ గుడి వద్ద వాహనాలు తలకి చేస్తుండగా రికార్డులు సక్రమంగా లేని వాహనం పట్టుబడింది .వాహన చోదకున్ని విచారించగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో పోలీసులు తమదైన శైలిలో విచారణ జరిపి ద్విచక్ర వాహనాల చోరీకు పాల్పడుతున్న వ్యక్తిగా గుర్తించారు. తమిళనాడు రాష్ట్రం పర్నంబట్ కు చెందిన ఖాదర్ బాషా కుమారుడు వసీం (25) తన స్నేహితుడు సుందరేషన్ కుమారుడు ప్రేమ్ కుమార్ (26) లు జట్టుగా ఏర్పడి వీకోట మండల పరిధిలో 10 ద్విచక్ర వాహనాలు చోరీ చేశారు. నిందితుల వద్ద నుండి చోరీకి గురైన ఐదు లక్షల రూపాయల విలువైన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు వారు తెలిపారు.

బావిలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి- తవణం పల్లి: బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. కారకంపల్లి గ్రామంలో జయరాం నాయుడు బావిలో ప్రమాదవశాత్తు పడి ఓ వ్యక్తి చనిపోయాడు. ఆ వ్యక్తిని వెలికి తీసి అతని ఆచూకీ ఆచూకీ తెలుసుకోగా చిత్తూర్ గిరింపేట , సిద్ధార్థ నగర్ కాలనీలో నివసిస్తున్నాడని పోలీసులు కనుగొన్నారు. తరువాత అతని కుమారుడు జగదీష్ సమాచారం తెలుసుకొని అతని తండ్రిగా గుర్తించాడు. అతని ఫిర్యాదు మేరకు తవణంపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -కార్వేటినగరం: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 జిల్లా అధ్యక్షుడు కిరణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల విద్యాశాఖ అధికారులు విజయకుమార్, మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏపీటీఎఫ్ నాయకులు కలసి కాలమానపట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు కోటేశ్వరరావు,గాయత్రిదేవీ, సునీత, ద్రాక్షాయణి,కేశవులు, నరేంద్ర, బాబు. ఫెడరేషన్ మండల అధ్యక్షులు బాబు, ప్రధాన కార్యదర్శి కదిరివేలు, గౌరవ అధ్యక్షుడు ఆనంధయ్య, నాయకులు దొరబాబు,ధనంజయులు, రామమూర్తి, మేనక, శ్రీదేవి, గిరిబాబు, మాండవ్య, పలువురు పాల్గొన్నారు.

కరుణాకర్ రెడ్డిని కలిసిన కృపాలక్ష్మి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసిపి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డిని గంగాధర నెల్లూరు వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృపా లక్ష్మి తిరుపతిలోని ఆయన స్వగృహంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆమె తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతోనే లాభదాయకం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: రైతులకు ప్రకృతి వ్యవసాయంతో లాభదాయకం సాధించే దిశగా వ్యవసాయంలో మార్పులు సాధించాలని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం జీడి నెల్లూరుమండల పరిధిలోని ముక్కలత్తూరు గ్రామ పంచాయతీ పరిధిలో రైతులకు అవగాహన నిర్వహించారు. ఈ సంవత్సరం పూర్తిగా రైతులు ఆదాయం పొందే విధంగా రైతు సాధికార సంస్థ, జిల్లా సమైక్య సమన్వయంతో ప్రొటెన్షియల్ ఈ సి ఆర్ సి గా ఇతర రాష్ట్రాలకు వెళ్లటం శిక్షణ తీసుకుంటున్న రైతు మూర్తి ప్రకృతి వ్యవసాయ మండల క్షేత్రస్థాయి అధికారుల సమక్షంలో ఎక్కువ మొత్తంలో జీవామృతం తయారు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్, ఎస్ డి ఏ హేమావతి, మాస్టర్ ట్రైనర్ ప్రతాప్, ఐ సి ఆర్ పి భాస్కర్ రెడ్డి, వ్యవసాయ అధికారి రాజశేఖర్ బాబు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి -సోమల: మండలంలోని అన్నెమ్మ గారి పల్లె పంచాయతీ పరిధిలోని గ్రామాలలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి లలిత కుమారి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు. జెసిబి ద్వారా పిచ్చి మొక్కలు తొలగించడం, కాలువలలో మురికి వ్యర్థాలు తొలగించారు. ప్రజలకు రక్షిత మంచినీటి పథకం ద్వారా అందిస్తున్న తాగునీరు వృధా కాకుండా పైపులైన్ల లీకేజీని అరికట్టారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

గాండ్ల సంక్షేమ సేవా సంఘం ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి -పలమనేరు: పలమనేరు పట్టణంలోని ఏవిసి ఫంక్షన్ హాల్లో గాండ్ల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గాండ్ల కులస్థుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పలమనేరు శాసన సభ్యులు ఎన్ అమరనాథ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాండ్ల కులస్థుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు రాజేంద్రన్, అమరేంద్ర బాబు,కోదండరామయ్య, మురళీకృష్ణ పాల్గొన్నారు.

CHANGE OF NAME

Iam Chandrappa (old pet) s/o Bhusappa (old name) have changed my name as Muniappa Chandrappa (new name) s/o Buseppa (new name) address Kothapeta, Kuppam, Chittoor Dist., A.P. Pin: 517 425, Cell: 9100408179

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) :: PUTTUR.
O.S.No.522/2016

Between-
K. Rathnamma (died) and another ...**Plaintiffs**
And
M. Gunasekhar Naidu and others ...**Defendants**

To
SUMMONS TO DEFENDANT No.9

D9: R. Jyothi. W/o Manikanteswara Naidu. Hindu, aged about 52 years, Kakarlavaripalli village, Irala Mandal, Chittoor District.

Madam.

Please take summons that the plaintiffs filed the above suit against you and others for partition of the plaint schedule properties and the said suit was posted to 10-01-2025 for your appearance. If you have got any objectioris you may appear on 10-01-2025 at 10.30 A.M. cither in person or through your counsel and file your objections. In the event of your failure, the matter will be decided exparte.

Hearing date: 10-01-2025
Sri K. Purushotham, M.A., B.L.
Advocate for plaintiffs, Puttur.